GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : బుధవారం- డిసెంబర్ 13-2023 పేజీలు : 3

కాంగ్రెస్ 70 ఏళ్లుగా దేశాన్ని దోచుకుంటోంది..

-ప్రధాని మోదీ ట్వీట్

టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీ :
ఒడిశాకు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇంట్లో నోట్ల గుట్టలు బయటపడటం జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఒడిశా, జార?ండ్, కోల్‌కతాలో లిక్కర్ వ్యాపారం చేసే కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన ఆస్తులపై ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించింది. గత నాలుగు రోజుల నుంచి డబ్బులను లెక్కించిన ఐటీ అధికారులు రికార్డు స్థాయిలో రూ.353 కోట్ల నగదు, 3 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. జార?ండ్, ఒడిశా, కోల్‌కతాలో ఎంపీకి చెందిన ఆస్తులపై ఏకకాలంలో దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు పెద్ద మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు. ఓ ఎంపీ దగ్గర ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. అయితే, ఎంపీని టార్గెట్‌గా చేసుకుని కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రధాని మోదీ దగ్గర నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు అందరూ.. ఈ అంశంపై స్పందిస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ.350 కోట్ల నల్లధనం, సుమారు 3 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం మరోసారి కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. జనాదరణ పొందిన 'మనీ హీస్ట్' క్రైమ్ సిరీస్ డ్రామాను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ కాంగ్రెస్ 70 ఏళ్లుగా దేశాన్ని దోచుకుంటోందంటూ విమర్శించారు. "భారతదేశంలో, 'మనీ హీస్ట్' ఫిక్షన్ ఎవరికి అవసరం.. 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పురాణగాథలు.. లెక్కింపులో ఉన్న దోపిడీలు ఇవే".. అంటూ పీఎం మోదీ ఎక్స్‌లో పోస్ట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజంట్ మనీ హీస్ట్.. అనే క్యాప్షన్‌తో బీజేపీ షేర్ చేసిన వీడియోను ప్రధాని మోదీ షేర్ చేశారు.

ప్రధాని మోదీ ట్వీట్..
ఒడిషాకు కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన ఆస్తులపై దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు రికార్డు స్థాయిలో రూ.353 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. దేశంలోని ఏ దర్యాప్తు సంస్థ కూడా ఇంత వరకు ఇంత పెద్దమొత్తంలో నగదును స్వాధీనం చేసుకోలేదని.. ఇదే అత్యధికమని అధికారులు పేర్కొన్నారు. నగదు స్వాధీనం తరువాత.. ఒడిశాలో అధికార పార్టీ బిజూ జనతా దళ్ (బిజెడి), బిజెపి, కాంగ్రెస్ మధ్య రాజకీయాలు వేడెక్కాయి.
గత రెండు దశాబ్దాలుగా ఒడిశాలో దేశీ మద్యం వ్యాపారాన్ని చేపట్టేందుకు సాహు సోదరులకు బిజెడి ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చిందని ఒడిశాలోని ప్రతిపక్ష బిజెపి ఆరోపించింది. కాషాయ పార్టీ జాతీయ నాయకత్వం కాంగ్రెస్‌ను ప్రశ్నించగా, రాష్ట్రంలోని బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని బిజెడి బిజెపిపై మండిపడుతోంది. అంతేకాకుండా.. జాతీయ స్థాయిలో ఎంపీ అవినీతి కేంద్రంగా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి.

రేవంత్ మార్క్ పోలీసింగ్..

- పోలీస్ శాఖలో ప్రక్షాళన షురూ..
- సిన్సియారిటీకి పెద్ద పీట
- మూడు కమిషనరేట్లలో ముగ్గురు సీపీలను బదిలీ

టీ మీడియా, డిసెంబర్ 12,హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పోలీస్ శాఖలో పెను మార్పు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేసింది. ఇప్పటికే మూడు కమిషనరేట్లలోని ముగ్గురు సీపీలను బదిలీ చేస్తూ.. కొత్తగా ముగ్గురు సీపీలను నియమించింది. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు నూతన పోలీస్ అధికారులు సిద్ధం అయ్యారు.

శివధర్ రెడ్డి మార్క్
రేవంత్ నాయకత్వంలో కొలువుదీరిన ప్రభుత్వం భారీ ప్రక్షాళనను మొదలు పెట్టింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక పదవుల్లో ఉన్న వారిని నియమించుకోవడంతో పాటు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్ల, ఎస్పీ లు, బాధ్యతల్లో మార్పులు చేర్పులు చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొంత మంది ఐపీఎస్ అధికారులు ఒక వెలుగు వెలిగారు. వారిలో కొందరైతే ప్రభుత్వానికి దాసోహమన్నట్లుగా పని చేశారన్న విమర్శలూ ఉన్నాయి.
తాజాగా రాష్ట్రంలో కీలక కమిషనరేట్లగా ఉన్న హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలను బదిలీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. హైదరాబాద్ సీపీగా కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్ బాబును నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఒకటి రెండు రోజుల్లో మరి కొన్ని కమిషనరేట్ల లలో సీపీలను, జిల్లా ఎస్పీలను సైతం మార్చే యోచనలో ప్రభుత్వం ఉంది. కొత్త ప్రభుత్వం, కొత్త జట్టులా సీఎం రేవంత్ రెడ్డి తన పరిపాలన మార్క్ ను చూపించబోతున్నారు. అలాగే ఇంకా కొంత మంది ఐపీఎస్ లు అవే కీలక పోస్టుల్లో కొనసాగుతున్నారు. కొత్త ప్రభుత్వంలో వారిని లూప్‌లైన్‌లో పెట్టి, ఈ పదేళ్ళలో మంచి అధికారి అని పేరున్న, సమర్థులైన చాలా మంది అధికారులకు సరైన పోస్టింగ్ లు దక్కలేదు. దీంతో ఆ అధికారులను గుర్తించి వారికి తగిన పోస్టింగులు ఇవ్వనున్నారన్న సమాచారం.

వచ్చే పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

మాజీ మంత్రి హరీశ్ రావు

టీ మీడియా, డిసెంబర్ 12, సంగారెడ్డి :
పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. ఓడిపోయామని కుంగిపోవద్దు. వచ్చే పంచాయతీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డిలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో మాత్రం ఈ సారి గులాబీ జెండా ఎగిరింది. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు. అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అయినా ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామన్నారు. 2004 లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణపై కేసీఆర్ కి ఉన్న ప్రేమ ఇతరులకు ఉండదని పేర్కొనర్నారు. 14 ఏండ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ తెచుకున్నామని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోలేదు..లేనప్పుడు కుంగిపోలేదు. బీఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా మనమెప్పుడు ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టింది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. వాళు మనకంటే బాగా చేయాలని కోరుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం కొట్లాడుదాం. ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్తు మనకే ఉంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరం కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదాం. తప్పొప్పులు సరి చేసుకొని ప్రజల పక్షాన నిలబడుదామన్నారు.

పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్..

-బీసీ సామాజిక వర్గానికే పీసీసీ పగ్గాలు..?

టీ మీడియా, డిసెంబర్ 12,హైదరాబాద్బ్యూరో :
తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల పై ఫోకస్ పెట్టింది.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం బిజిబిజీగా ఉన్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ గా.. అటు ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. సీఎంగా అన్ని వ్యవహారాలను చూస్తూనే.. పార్టీ కార్యక్రమాలను భుజాన వేసుకుని ముందుకు నడిపిస్తున్నారు. ఈ తరుణంలో పూర్తిస్థాయిలో పీసీసీ నియామకంపై గాంధీభవన్ లో జోరుగా చర్చ జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికలకు 3 నేలలు మాత్రమే ఉండడంతో పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. 17 స్థానాల్లో దాదాపు 15 %--% 16 స్థానాలు కైవసం చేసుకోవాలని భావిస్తున్నారు.. అందులో భాగంగా పూర్తి స్థాయి పీసీసీ నియామకంపై హైకమాండ్ దృష్టి పెట్టింది.అయితే, ముఖ్యమంత్రిగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉండడం, డిప్యూటీ సీఎంగా ఎస్సి సామాజిక వర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో పీసీసీ పదవి బీసీలకు ఇవ్వనున్నారనే చర్చ జరుగుతుంది. అయితే పీసీసీ ఆశిస్తున్న వారిలో సీనియర్ నేతలైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ ల పేర్లు వినిపిస్తున్నాయి. పీసీసీ బీసీలకు ఇస్తే.. బీసీలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంలో సమ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎన్నికల్లో కూడా అన్ని వర్గాల వారు అండగా నిలబడే అవకాశం ఉందని చర్చ జరుగుతుంది.మంత్రి వర్గంలో మైనార్టీలకు స్థానం లేకపోవడంతో ఒకవేళ పీసీసీ మైనారిటీలకు అవకాశం కల్పిస్తే.. సీనియర్ నేత షబ్బీర్ అలీ కి ఇచ్చే అవకాశం ఉంది. షబ్బీర్ అలీ సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు.. ముందు నుంచి రేవంత్‌కి అండగా ఉన్నారు. షబ్బీర్ అలీని మంత్రి వర్గంలోకి తిసుకోవాలని సీఎం భావిస్తున్నారు. ఒకవేళ ఆయనకు మంత్రి పదవి దక్కకపోతే పీసీసీ రేసులో ఉండే అవకాశం ఉంది. వీరితో పాటు గతంలో పీసీసీ ఆశించి ఎన్నికల్లో ఓటమి చెందిన జగ్గారెడ్డి, జీవన్ రెడ్డి లు సైతం పీసీసీ ఆశిస్తున్నట్లు సమాచారం.. ఒకవేళ సామాజిక సమీకరణలను అధిష్టానం దృష్టిలో పెట్టుకుంటే బీసీలకే పీసీసీ వచ్చే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుందిఇప్పుడిప్పుడే ప్రభుత్వ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ.. త్వరలోనే పీసీసీ చీఫ్ ను మారుస్తుందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునే వ్యూహంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ పదవిని ఎవరికి ఇస్తుంది.. రేసులో ఎవరెవరు ఉంటారు.. తెలియాలంటే.. మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే..

గ్యారెంటీలలో మరికొన్ని డిసెంబర్ 28 నుంచి అమలు

టీఎస్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టీ మీడియా, డిసెంబర్ 12, అమరావతి :
తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క కుటుంబ సమేతంగా తిరుమలను దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొని పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం తిరుమల ఆలయ ఆవరణలో మంత్రి మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఆరు గ్యారెంటీలో మరికొన్నింటినీ అమలు చేయనున్నామని , పార్టీ పరంగా ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలలో రెండు పథకాలను ప్రారంభించామని అన్నారు. టీఎస్ ఆర్టీసీ బస్‌లో మహిళలకు మహాలక్ష్మి పేరిట ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.10లక్షల వరకు సహాయం పెంపును ప్రారంభించామని వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా నిలిచిపోయిన రైతు బంధు నిధులను మంగళవారం నుంచి విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. రైతు భరోసాపై చర్చించి నిర్ణయం తీసకోనున్నామని భట్టి తెలిపారు. రాష్ట్ర ఆర్థికమంత్రి, విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించినందున ఆర్థిక వనరులు, ఆర్థిక వనరుల పెంపుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందేలా ఆశీర్వదించాలని స్వామివారిని కోరుకున్నట్లు వెల్లడించారు.

వారిని మసీదులోకి అనుమతించాల్సిందే

- హైకోర్టు

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ :
మహిళలను మసీదుల్లోకి అనుమతించాలని తెలంగాణ హైకోర్టు తాజాగా పేర్కొంది. మసీదు. జాషన్స్, ఇతర ప్రార్థనా మందిరాల్లోకి షియా తెగకు చెందిన మహిళలను అనుమతించాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. షియా ముస్లిం మహిళలను మసీదు, ఇతర పవిత్ర ప్రాంతాల్లో ప్రార్థనలకు అనుమతించట్లేదంటూ 'అంజుమన్ ఎ అలవి షియా ఇమామియా ఇత్నా అశరి (అక్బరీ) సొసైటీ' కార్యదర్శి ఆస్మా ఫాతిమా హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై హైకోర్టు జడ్జి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. ఇబ్దత్‌కానాకు చెందిన ముత్తవల్లీల కమిటీ కేవలం షియా తెగకు చెందిన మహిళలకు ప్రార్థనా మందిరాలకు అనుమతించడంలేదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఈ విషయంలో వక్ఫ్ బోర్డుకు వినతి పత్రాలు అందించిన ఉపయోగం లేకపోయిందని చెప్పారు. షియా ముస్లిం మహిళలను మసీదు, ఇతర పవిత్ర ప్రాంతాల్లో ప్రార్థనలకు అనుమతించట్లేదంటూ 'అంజుమన్ ఎ అలవి షియా ఇమామియా ఇత్నా అశరి (అక్బరీ) సొసైటీ' కార్యదర్శి ఆస్మా ఫాతిమా హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై హైకోర్టు జడ్జి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. ఇబ్దత్‌కానాకు చెందిన ముత్తవల్లీల కమిటీ కేవలం షియా తెగకు చెందిన మహిళలకు ప్రార్థనా మందిరాలకు అనుమతించడంలేదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఈ విషయంలో వక్ఫ్ బోర్డుకు వినతి పత్రాలు అందించిన ఉపయోగం లేకపోయిందని చెప్పారు. మరోవైపు, ఖురాన్ ప్రకారమే ప్రార్థనా మందిరాల్లోకి అనుమతి ఉంటుందని వక్ఫ్ బోర్డు తరపు న్యాయవాది పేర్కొన్నారు. అయితే, మహిళలపై వివక్ష ప్రదర్శించడం తగదని, రాజ్యాంగం వారికి సమానత్వ హక్కులు కల్పించిందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలో షియా మహిళలను ప్రార్థనా మందిరాల్లోకి అనుమతించాలంటూ ముత్తవల్లీ కమిటీని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

నన్ను చూసేందుకు రావ్వొద్దు.. నేనే మీ ముందుకు వస్తా

- బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ :
తుంటి గాయంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. తనను చూసేందుకు యశోద ఆసుపత్రికి దయచేసి రావ్వొద్దని కోరారు. తనతో పాటు వందలాది మంది పేషెంట్లకు ఇబ్బంది కలగకూడదన్నారు. ఇన్ఫెక్షన్ సోకుతుందని వైద్యులు తనను బయటకు పంపడం లేదన్నారు. తాను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని.. త్వరలోనే సాధారణ స్థితికి చేరుకొని మీ ముందుకు వస్తానన్నారు. ఈ మేరకు ఆసుపత్రి బెడ్ నుంచి వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

మాజీ డీజీపీ అంజనీ కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్:
మాజీ డీజీపీ అంజనీ కుమార్‌పై కేంద్ర ఎన్నికల సంఘం సస్పెన్షన్ ఎత్తివేసింది. డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగియక ముందే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని అప్పటి డీజీపీ అంజనీ కుమార్‌తోపాటు అదనపు డీజీ సంజయ్ కుమార్, మహేశ్ భగవత్ కలిశారు. దీంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేయగా, మిగిలిన ఇద్దరు ఐపీఎస్ అధికారులకు నోటీసులు జారీచేసింది. అయితే తాను ఉద్దేశపూర్వకంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదని ఈసీకి మాజీ డీజీపీ తెలిపారు. ఎన్నికల ఫలితాల రోజున రేవంత్ రెడ్డి పిలిస్తే వెళ్లానని చెప్పారు. ఇలాంటి ఘటన పునరావృతం కాదని వివరణ ఇచ్చారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఈసీ.. సస్పెన్షన్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సీఈసీ సమాచారం అందించింది.

ఇచ్చిన హామీలను తప్పక నెర వేరుస్తా

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ :
ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలందరికి అందుబాటులో ఉంటూ ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తానని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హౌసింగ్ ఈఈ వెంకట్‌దాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, రేణుకా నగర్‌కు చెందిన కమిటీ ప్రతినిధులు, అలాగే వెస్ట్ మారేడ్‌పల్లిలోని బ్రహ్మకుమారీలు, బన్సీలాల్‌పేట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా, ఈ నెల 30న గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే 10 స్టేట్ మీట్‌కు హాజరు కావాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు నిర్వహాకులు ఆహ్వానించారు.

ప్రభుత్వం - గవర్నర్ మధ్య మరో రచ్చ..

సీఎం విజయన్‌పై ఆరిఫ్ ఆరోపణలు

-దాడి చేయించేందుకు కుట్ర చేయించారు

టీ మీడియా, డిసెంబర్ 12,తిరువనంతపురం :కేరళ ప్రభుత్వం %--% అక్కడి గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ మధ్య మరో వివాదం మొదలైంది. తనపై దాడి చేయించేందుకు ముఖ్యమంత్రి విజయన్ కుట్ర చేశారని గవర్నర్ ఖాన్ ఆరోపించారు. తాను తిరువనంతపురం ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న సమయంలో ఎస్ ఎఫ్ ఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నల్ల జెండాలు పట్టుకొని నిరసనకు దిగారని అన్నారు. కొందరు తన కారు అద్దాలు పగులగొట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. ఆందోళనకారులంతా పోలీసు వాహనాల్లో వచ్చారని ఆరోపించారు. తాను కారు దిగడంతో వాళ్లంతా చెల్లచెదురయ్యారని తెలిపారు. తనను ముట్టడించిన వారిని అరెస్టు చేయవద్దని సీఎం కార్యదర్శి చెప్తుండటం తాను విన్నానని గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు.కేరళ సీఎం విజయన్ ప్రోద్బలంతోనే ఎస్ ఎఫ్ ఐ కార్యకర్తలు తనపై దాడికి దిగారని గవర్నర్ ఆరోపించారు. ఢిల్లీ వచ్చిన గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఈ ఉదయం మీడియాతో మాట్లాడారు. తన కారు కొత్తదని, కొని ఆరు నెలలు కూడా కాలేదని తెలిపారు. ఆ కారు అద్దాలు మొత్తం ధ్వంసమయ్యాయని అన్నారు. విద్యార్థులు నల్లజెండాలు ఊపినా, తనకు వ్యతిరేకంగా నినాదాలు చేసినా, తాను పట్టించుకోనని, కాని విద్యార్థుల ముసుగులో వారిని సీఎం విజయన్ పంపించారని ఆరోపించారు. స్వయంగా పోలీసు శాఖను చూస్తున్న సీఎం విజయన్ ఇలాంటి ఆదేశాలు జారీ చేస్తే పాపం పోలీసులు ఏం చేస్తారని ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ వాపోయారు.

ప్రజావాణిలో వచ్చే ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

మంత్రి కొండా సురేఖ

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ :
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి అనూహ్య స్పందన లభించింది. అర్జిదారుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని, వారి అర్జీలను తీసుకున్నారు. ప్రతి అర్జీకి ఒక నంబర్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే అర్జిదారుల రిఫరెన్స్ కోసం వారి సెల్ ఫోన్ నంబర్‌కు మెసేజ్ పంపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజావాణి నిర్వహణను జలమండలి ఎండీ దాన కిశోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ, ఆయుష్ డైరెక్టర్ హరిచందన, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొంత్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాకిస్థాన్ ఆర్మీ బేస్‌పై ఆత్మాహుతి దాడి

- 23 మంది మృతి

టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీ :
పాకిస్థాన్ ఆర్మీ బేస్‌పై ఆత్మాహుతి దాడి జరిగింది. ఆఫ్ఘన్ సరిహద్దులోని ఖైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్స్‌లో మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ దాడిలో 23 మంది మరణించిగా, మరో 27 మందికి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు. పాకిస్థాన్ తాలిబన్‌తో సంబంధం ఉన్న తెహ్రీక్-ఇ-జిహాద్ పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. ఖైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్స్‌లోని డేరల్ ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలో పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక సైనికస్థావరంపై పేలుడు పదార్థాలతో నిండి ఉన్న ఆత్మాహుతి వాహనం పేలినట్లు అధికారులు తెలిపారు. మూడు గదులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, నిద్రలో ఉన్నవారంతా అలాగే మృత్యువాత పడ్డారని అన్నారు. శిథిలాల నుండి మృతదేహాలను బయటకు తీయాల్సి ఉందని, మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని చెప్పారు. వారంతా సాధారణ దుస్తులు ధరించి ఉండటంతో సైనికులా కాదా అనేది గుర్తించాల్సి ఉందని అన్నారు. ఈ ఘటనపై పాకిస్థాన్ ఆర్మీ స్పందించాల్సి వుంది.

కేసీఆర్‌ను పరామర్శించిన అక్బరుద్దీన్ ఓవైసీ

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ :
సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు అక్బరుద్దీన్. కేసీఆర్ త్వరగా కోలుకోని ప్రజా సేవలోకి రావాలని అక్బరుద్దీన్ ఆకాంక్షించారు. కేసీఆర్‌ను చంద్రబాబు, చిరంజీవి, ప్రకాశ్ రాజ్, భట్టి విక్రమార్క, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులుతో పాటు పలువురు నాయకులు పరామర్శించిన సంగతి తెలిసిందే. కేసీఆర్ కాలు జారి కింద పడడంతో ఆయనకు హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కేసీఆర్ వాకర్ సాయంతో నడుస్తున్నారు. మరో ఐదారు వారాల పాటు కేసీఆర్‌కు విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పారు.

హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి

- మంత్రి పొన్నం ప్రభాకర్

టీ మీడియా, డిసెంబర్ 12, హుస్నాబాద్ :
కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో మంత్రికి పౌరసన్మానం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితతో పాటు పాలకవర్గం మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హుస్నాబాద్ పట్టణానికి చుట్టూ 40కిలోమీటర్ల వరకు పెద్ద పట్టణం లేదని, హుస్నాబాద్ పట్టణాన్ని నగరంగా తయారు చేసి ఈ ప్రాంత ప్రజలు గర్వంగా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. హుస్నాబాద్‌కు మెడికల్ కాలేజీ మంజూరు ఖాయమని, ఇందుకోసం స్థల పరిశీలన చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించామని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, అనంతరం అభివృద్ధి ఎజెండాగా పనిచేయాలని సూచించారు. అనంతరం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. అక్కడ వాసవీ సేవా సమితి వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దవాఖాన లోపలికి వెళ్లి రోగులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ

టీ మీడియా, డిసెంబర్ 12, జైపూర్ :
రాజస్థాన్ ముఖ్యమంత్రి పేరును బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భజన్ లాల్ శర్మ పేరును ఫైనల్ చేసింది. బీజేపీ శాసనసభ పక్ష సమావేశంలో భజన్‌లాల్ శర్మను సీఎంగా ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం ఎదురుచూసిన వసుంధర రాజేను బీజేపీ అధిష్టానం పక్కన పెట్టింది. భజన్ లాల్ శర్మ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. తొలిసారిగా ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కొత్తవారికే సీఎంగా అవకాశం ఇచ్చింది బీజేపీ అధిష్టానం. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో సంగనేర్ నియోజకవర్గం నుంచి శర్మ గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి పుష్పేంద్ర భరద్వాజ్‌పై 48,081 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే సీఎం రేసులో వసుంధర రాజే, గజేంద్ర షెకావత్, మహంత్ బాలాకాంత్, దియా కుమారి, అనిత భదేల్, మంజు బఘ్‌మర్, అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా ఉన్నారు. కానీ చివరికి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన భజన్ లాల్ శర్మకు సీఎం పదవి వరించింది.

పెన్షన్ కొత్తరేషన్ కార్డులపై కోటి ఆశలు

టీ మీడియా, డిసెంబర్ 12, పెద్దపల్లి బ్యూరో :
తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.మండలం లోని ఆయా గ్రామాల ప్రజలు పెన్షన్ రేషన్ కార్డుల కొరకు ఎదురుచూపు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని తక్షణమే అమలు చేయాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు. కాకపోతే ఆయా పథకాలు పొందాలంటే రేషన్‌కార్డులు కీలకం కానున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రేషన్ కార్డు అనేది అత్యంత ప్రాధాన్యం. దీంతో తమకు నిరాశ తప్పదని ఇప్పటి వరకు కార్డు పొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం రేషన్‌కార్డులు జారీచేసే ప్రక్రియపై ఫోకస్ చేయాలని వారు కోరుతున్నారు. కార్డులు లేక ఎన్నో ఏళ్లుగా సంక్షేమ పథకాలకు దూరమయ్యామని, అలాగే రేషన్ బియ్యం పొందలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత గల పెన్షన్ దారులు కూడా కొత్త ప్రభుత్వ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.ఇప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వమైనా తమకు రేషన్‌కార్డులు,అర్హులకు పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యాశాఖలోనూ భారీ అవినీతి

-జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

టీ మీడియా, డిసెంబర్ 12,మంగళగిరి:
మద్యం, ఇసుకలో మాత్రమే అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రజలు అనుకున్నారు. కానీ, పేద విద్యార్థుల కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులను కూడా వైసిపి ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు, కేంద్రం నుంచి విద్యాభివఅద్ధికి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని వివరించారు. జగన్న విద్యా కిట్లలో రూ.120 కోట్ల అవినీతి జరిగిందని, ఆ నిధులను ఉత్తరాంధ్ర, తాడేపల్లి, రాయలసీమ ప్రాంతానికి తరలించారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్ధారించిందని తెలిపారు."అమ్మ ఒడిలో కూడా మోసం జరిగింది. స్కూల్ మెయింటెనెన్స్ కోసం ఒక్కో విద్యార్థి రూ.వెయ్యి చొప్పున ఇచ్చారు. ఆ నిధులు రూ.180 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు చెల్లించలేదు. సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు రూ.700 కోట్ల ఎయిడ్ ఇచ్చింది. కేంద్రం, ఇతర సంస్థల నుంచి రాష్ట్రానికి రూ.6వేల కోట్లు వచ్చాయి. ఏడాదిలోనే కార్యక్రమాలు పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. 27 నెలలు పూర్తయినా కార్యక్రమంలో పురోగతి లేదు. నాడు-నేడు రెండో విడతలో 13,860 అదనపు పాఠశాల గదులు నిర్మిస్తామన్నారు. కానీ, ఇప్పటి వరకు 612 అదనపు పాఠశాల గదులు మాత్రమే పూర్తయ్యాయి. పాఠశాలల్లో 6,001 ప్రహరీల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఇప్పటి వరకు 600 ప్రహరీలు మాత్రమే పూర్తయ్యాయి.రాష్ట్రంలో 23,221 పాఠశాలలకు గాను.. 1,174 స్కూళ్లలోనే సౌకర్యాలు కల్పించారు. విద్యాశాఖలో కనీసం 10శాతం పనులు పూర్తి చేయలేదు. స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం కింద కేంద్రం నిధులు ఇచ్చింది. పాఠశాలల్లో 49,293 మరుగుదొడ్లు పూర్తి చేసినట్టు నివేదిక ఇచ్చారు. కేంద్రం, ఇతర సంస్థల నుంచి వచ్చిన రూ.6వేల కోట్లలో రూ.3,747 కోట్లు ఖర్చు పెట్టారు. ఎప్పుడూ వ్యక్తిగత విమర్శలు చేసి తప్పించుకునే సీఎం జగన్.. ఈ అంశాలపై స్పందించాలి. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాలని మహువాకు నోటీసులు

టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీ :
ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాలంటూ టిఎంసి నేత మహువాకు నోటీసులు అందినట్లు సంబంధిత వర్గాలు మంగళవారం తెలిపాయి. ఆమె అధికారిక బంగ్లాను ఖాళీ చేయాల్సిందిగా లోక్‌సభ హౌసింగ్ కమిటీ మహువాకు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నాయి. 30 రోజుల గడువు ఇచ్చినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. వ్యాపారవేత్త నుండి నగదు తీసుకుని మహువా మొయిత్రా పార్లమెంటులో ప్రశ్నలు అడిగారంటూ బిజెపి ఆరోపించింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ ఆమెను బహిష్కరించాల్సిందిగా నివేదిక సమర్పించింది. ఈ నివేదికకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ.. ఆమెను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు గతవారం స్పీకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. లోక్‌సభ తనపై విధించిన అనర్హతవేటుని సవాలు చేస్తూ సోమవారం మహువా సుప్రీంకోర్టుని ఆశ్రయించారు.

అమిత్‌షాకి చరిత్రను తిరగ రాయడం అలవాటే

- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీ :
భారత దేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూని టార్గెట్ చేస్తూ బిజెపి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు చరిత్రను తిరగరాసే అలవాటు ఉందని ఎద్దేవా చేశారు. మంగళవారం పార్లమెంటు భవనం ఎదుట మీడియాతో మాట్లాడారు. " భారత దేశం కోసం నెహ్రూ తన జీవితాన్ని త్యాగం చేశారు. కొన్నేళ్ల పాటు జైలులో కూడా గడిపారు. అమిత్‌షాకు చరిత్ర తెలియదు. తెలసుకుంటారని కూడా నేను ఆశించను. ఎందుకంటే ఆయనకు చరిత్రను తిరగరాసే అలవాటు ఉంది " అని అన్నారు. ఇవి కేవలం వాస్తవాల నుండి ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలని మండిపడ్డారు. ఆర్టికల్ 370ని మోడీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని సోమవారం సుప్రీంకోర్టు సమర్థించిన అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నెహ్రూ రెండు సరిదిద్దుకోలేని తప్పులు చేశారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఒకటి. పాకిస్థాన్‌తో భారత్ యుద్ధం సమయంలో కాల్పుల విమరణ ప్రకటించడం, రెండు.. కాశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితికి తీసుకువెళ్లడం వంటి తప్పులు చేశారని అన్నారు. "కాల్పుల విరమణ ప్రకటించకుంటే పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె) సమస్య ఉండేది కాదు. హైదరాబాద్‌కి సమస్య ఎదురైతే.. ఆ సమస్యని పరిష్కరించేందుకు నెహ్రూ హైదరాబాద్ వెళతారా లేదా లక్షద్వీప్, జునాగఢ్ లేదా జోధ్‌పూర్ వెళతారా అని ప్రశ్నించారు. కాశ్మీర్ అంశాన్ని ఐరాసలో ప్రస్తావించారని, అక్కడ కూడా సమస్యను పరిష్కరించకుండా మధ్యలో వదిలివేశారని అన్నారు.

వచ్చే ఏడాది సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ :
వచ్చే ఏడాది 2024 సంవత్సరానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సెలవుల జాబితాను ప్రకటించింది. 2024 సంవత్సరంలో సాధారణ సెలవులు 27, ఐచ్ఛిక సెలవులు(ఆప్షనల్ సెలవులు) 25 ఉండనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కాగా.. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలాఉంటే.. 2024 జనవరి 1న ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సర్కార్ సెలవును ప్రకటించింది. దీనికి బదులు ఫిబ్రవరి 10వ తేదీన రెండో శనివారాన్ని పని దినంగా ప్రకటించింది.

సాధారణ సెలవుల జాబితా :
జనవరి 1, జనవరి 14 (భోగీ), జనవరి 15 (సంక్రాంతి), జనవరి 26 (రిపబ్లిక్ డే), మార్చి 8 (మహాశివరాత్రి), మార్చి 25 (హోలీ), మార్చి 29 (గుడ్ ఫ్రైడే), ఏప్రిల్ 5 (బాబూ జగ్జీవన్‌రాం జయంతి), ఏప్రిల్ 9 (ఉగాది) , ఏప్రిల్ 11, 12 (రంజాన్), ఏప్రిల్ 14 (అంబేద్కర్ జయంతి), ఏప్రిల్ 17 (శ్రీరామనవమి), జూన్ 17 (బక్రీద్), జూలై 17 (మొహర్రం), జూలై 29 (బోనాలు), ఆగస్ట్ 15 (ఇండిపెండెన్స్ డే), 26 (శ్రీకృష్ణాష్టమి), సెప్టెంబర్ 7 (వినాయక చవితి), సెప్టెంబర్ 16 (ఈద్ మిలాద్ ఉన్ నబీ), అక్టోబర్ 2 (గాంధీ జయంతి), అక్టోబర్ 12, 13 (విజయదశమి), అక్టోబర్ 24 (దీపావళి), నవంబర్ 25 (గురునానక్ జయంతి), డిసెంబర్ 25, 26 (క్రిస్మస్) ఉన్నాయి.

ఆప్షనల్ సెలవుల జాబితా :
జనవరి 16 (కనుమ), జనవరి 25 (హజ్రత్ అలీ బర్త్ డే), ఫిబ్రవరి 8 (షబ్ ఈ మిరాజ్), ఫిబ్రవరి 14 (శ్రీ పంచమి), ఫిబ్రవరి 26 (షబ్ ఈ బరత్), మార్చి 31 (షహదత్ హజత్ అలీ), ఏప్రిల్ 7 (షబ్ ఈ ఖదర్), ఏప్రిల్ 14 (తమిళ్ న్యూ ఇయర్స్ డే), ఏప్రిల్ 21 (మహావీర్ జయంతి), మే 10 (బసవ జయంతి), మే 23 (బుద్ధ పూర్ణిమ), జూన్ 25 (ఈద్ ఇ ఘదీర్), జూలై 7 (రత్నయాత్ర), జూలై 16 (మొహర్రం), ఆగస్టు 16 (వరలక్ష్మీ వ్రతం), ఆగస్టు 19 (శ్రావణ పూర్ణిమ) , అక్టోబర్ 10 (దుర్గాష్టమి), అక్టోబర్ 11 (మహార్నవమి), అక్టోబర్ 30 (నరక చతుర్ది), నవంబర్ 16 (సయ్యద్ మహమ్మద్ జువాన్‌పురి మహదీ జయంతి) సెలవులు ప్రకటించింది.

బాంబు పెట్టాం

ఆలస్యం చేస్తే మీకే నష్టం

-బెదింపు కాల్ కలకలం..

టీ మీడియా, డిసెంబర్ 12,బెంగళూరు:ఐటీ రాజధాని బెంగళూరు నగరంలో బాంబు బెదిరింపు కాల్ కలకలం సృష్టించింది. ఏకంగా గవర్నర్ బంగ్లా రాజ్‌భవన్‌లోనే బాంబు పెట్టామని హెచ్చరించారు. కొందరు ఫోన్లు చేసి పోలీసులకు, ప్రజలకు, అధికారులకు నిద్రలేకుండా చేశారు. రాజ్‌భవన్‌కు బాంబు బెదిరింపు కాల్ రావడంతో అప్రమత్తమైన పోలీసులు, రాజ్‌భవన్‌ను తనిఖీ చేయగా, బాంబు బెదిరింపు కాల్ ఫేక్ అని తేలింది. దీంతో విధానసౌధ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుల కోసం గాలిస్తున్నారు.

సర్కారు భూమిలో కట్టడాలు సహించరాని నేరం

- కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి

టీ మీడియా, డిసెంబర్ 12, జవహర్ నగర్ :
సర్కారు భూమిలో అక్రమ కట్టడాలు సహించరాని నేరమని, కబ్జాదారులపై క్రిమినల్కేసులు నమోదు చేస్తామని కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం జవహర్ నగర్ కార్పొరేషన్లో ఎన్నికల కోడ్ను ఆసరాగా చేసుకుని నిర్మించిన అక్రమ కట్టడాలను తహశీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ..
జవహర్నగర్ పూర్తిగా ప్రభుత్వ భూములే ఉన్నాయని, కబ్జాదారులు పేపర్లు లేవుట్లు వేస్తూ అమాయక ప్రజలకు అమ్ముతూ మోసం చేస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమ కట్టడాలన్నింటికి కూల్చివేస్తామని, ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ను అమలు చేయాలి

టీ మీడియా, డిసెంబర్ 12, మహానంది:
సుప్రీంకోర్టు తీర్పు ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మహానందిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ వర్కర్ల సంగం నాయకులు సావిత్రమ్మ, లక్ష్మీ నారాయనమ్మ, గౌరీ, కైరున్నిసాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు అమలు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని అన్నారు. పదవీ విరమణ చేసిన అనంతరం 5లక్షల బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.వేతనంలో సగం పింక్షన్ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ లను బలోపేతం చేయాలన్నారు. అంగన్వాడీ లకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడం లో తమ కృషి ఎంతగానో ఉందన్నారు. పనిభారంతో అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నామని తెలిపారు. తమ కోర్కెలను అమలు చేసేంత వరకు దీక్షను విరమించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు చండిదేవి, పాతిమ, సరస్వతి, పుష్పకల, మరియమ్మ, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జెన్‌కో పరీక్షలు వాయిదా..

టీ మీడియా, డిసెంబర్ 12,హైదరాబాద్:
తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 17న జరగాల్సిన జెన్ కో రాత పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ నెల 17న ఇతర పరీక్షలు ఉన్నందున జెన్ కో పరీక్షలను వాయిదా వేసినట్లు తెలంగాణ జెన్ కో వెల్లడించింది. పరీక్షలకు సంబంధించిన కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని టీఎస్ జెన్ కో తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోన్న ప్రజావాణిలో పలువురు అభ్యర్థులు.. జెన్‌కో పరీక్షలను వాయిదా వేయాలని వినతులు ఇచ్చారు. 17న ఇతర పరీక్షలు ఉన్నందును జెన్ కో పరీక్షలను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. వారి అభ్యర్థనపై స్పందించిన మంత్రి.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే పరీక్షలను వాయిదా వేస్తూ తెలంగాణ జెన్ కో నిర్ణయం తీసుకుంది.

గుంటూరు మున్సిపల్ కమిషనర్‌కి జైలు శిక్ష, జరిమానా విధింపు

- ఎపి హైకోర్టు

టీ మీడియా, డిసెంబర్ 12, అమరావతి:
గుంటూరు మున్సిపల్ కమిషనర్‌కు నెల రోజుల జైలు శిక్షతో పాటుగా 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు వెలువరిచింది.. వచ్చే నెల జనవర 2వ తేదీ 2023న హైకోర్టు రిజిస్ట్రారు కార్యాలయంలో లంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే..గుంటూరు కొత్తపేటలో యడవల్లివారి సత్రం లీజు చెల్లింపులో హైకోర్టు ఆదేశాలు పాటించక పోవటంతో.. కోర్టు ధిక్కరణ కింద ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. కాగా, గతంలోనూ సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు, మున్సిపల్ కమిషనర్లకు.. వివిధ కేసుల్లో కోర్టు ధిక్కరణకు పాల్పడితే.. హైకోర్టు జైలు శిక్షలు విధించిన విషయం విదితమే. ఇదే సమయంలో వారు హైకోర్టు ముందు హాజరై.. తమ తప్పును ఒప్పుకోవడంతో.. జైలు శిక్ష కాకుండా.. సాధాణ శిక్షలు అమలు చేసిన సందర్భాలు ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న కీర్తి చేకూరి కూడా శిక్షతో పాటు జరిమానా విధించింది.. మరి ఈ కేసులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి వేచిచూడాలి.

20న ప్రధాని మోడీతో సీఎం మమతా బెనర్జీ భేటీ

టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీ :
: కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను విడుదల చేయాలని పశ్చిమ బెంగాల్ కోరుతోంది. కేంద్ర నిధుల విడుదల కోరుతూ ఈనెల 20న ప్రధాని నరేంద్ర మోడీతో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమావేశం కానున్నారు. ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ కోరుతూ మమతా బెనర్జీ చేసిన వినతికి ప్రధాని కార్యాలయం (పీఎంఓ) సానుకూలంగా స్పందించిందని అధికారులు తెలిపారు. డిసెంబర్ 20 ఉదయం 11 గంటలకు ప్రధాని మోడీతో మమతా బెనర్జీ భేటీ అవుతారు. కాగా, వివిధ పద్దుల కింద కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌కు రూ. 1.15 లక్షల కోట్ల బకాయిలు ఉందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల వెల్లడించారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీతో దీదీ భేటీ కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా

టీ మీడియా, డిసెంబర్ 12, అమరావతి :
ఫైబర్ నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ జనవరి 17కు వాయిదా పడింది. మంగళవారం మధ్యాహ్నం ఈ కేసు సుప్రీంకోర్టులో విచారణలోకి రాగా న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేల ఎం. త్రివేది ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు పలు ఇరువర్గాలకు పలు సూచనలు చేసింది. ఫైబర్ కేసుకు సంబంధించిన విషయాలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ప్రభుత్వానికి సూచింది. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. 17- ఏపై చంద్రబాబు దాఖలు చేసిన పిటీషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఆ అంశంపై తీర్పు వచ్చాకే ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. అప్పటివరకు చంద్రబాబును అరెస్టు చేయవద్దన్న నిబంధన కొనసాగుతుందని గతంలోనే కోర్టు స్ప

సీఎం సెక్రటరీగా ఐపీఎస్ అధికారి షానవాజ్ ఖాసిం

టీ మీడియా, డిసెంబర్ 12,హైదరాబాద్ :

తెలంగాణలో సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఇప్పటికే జంట నగరాల పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లను ప్రభుత్వం మార్చింది. తాజాగా మరో మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటరీగా ఐపీఎస్ అధికారి షానవాజ్ ఖాసింను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుతం షానవాజ్ ఖాసిం హైదరాబాద్ రేంజ్ ఐజీగా ఉన్నారు. మరోవైపు హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబద్ సీపీగా అవినాశ్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్ బాబు నియమితులయ్యారు. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ సీపీ చౌహాన్ లను డీజీపీకి అటాచ్ చేశారు. వీరికి ఇంకా పోస్టింగ్ లు ఇవ్వలేదు. హైదరాబాద్ సీపీగా ఉన్న సందీప్ శాండిల్యను నార్కోటిక్స్ వింగ్ డైరెక్టర్ గా బదిలీ చేశారు.

ఆఫ్ఘనిస్థాన్‌ను వణికించిన భారీ భూకంపం

టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీ :

ఆఫ్ఘనిస్థాన్ మరోసారి భూకంపం తో వణికిపోయింది. మంగళవారం ఉదయం 7.35 గంటల సమయంలో బలమైన భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. కాగా, ఇటీవలే కాలంలో ఆఫ్ఘనిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్న విషయం తెలిసిందే. అక్టోబర్‌లో సంభవించిన భూకంపం దేశంలో ఎంతటి విధ్వంసం సృష్టించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. పశ్చిమ ప్రాంతంలో సంభవించిన ఈ భూకంపంలో 2 వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. భూకంపం కారణంగా వేలాది ఇళ్లు నేలమట్టమై ప్రజలు నిరాశ్రయులయ్యారు.

కొత్త రేషన్ కార్డులపై త్వరలో నిర్ణయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్:

పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 12 శాతం వినియోగదారులు రేషన్‌కార్డులు ఉపయోగించలేదని చెప్పారు. కొందరు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవినీతిలేని పారదర్శకమైన పాలన అందిస్తామన్నారు. సచివాలయంలో యాసంగి, వర్షాకాంలో ధాన్యం ఉత్పత్తిపై అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లింగ్ సామర్థ్యం, బియ్యం నాణ్యత అధికారులు మంత్రికి వివరించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. రూ.56 వేల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ హామీ వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

- పలువురికి గాయాలు

టీ మీడియా, డిసెంబర్ 12, హనుమకొండ :

హనుమకొండ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం ఓగులపూర్ వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వరంగల్ 2 డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండ నుంచి ఏటూరు నాగారం వెళుతోంది. ఈ క్రమంలో ఓగులపూర్ వద్దకు రాగానే బస్సు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పెను ప్రమాదం తప్పడంతో ఆర్టీసీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం లేదు

- మంత్రి కోమటిరెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్

: ఉమ్మడి ఏపీ భవన్ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ పనులను చేపట్టాలనుకుంటున్నామని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. ఉమ్మడి ఏపీ భవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీ భవన్‌కు చెందిన ఆస్తులను పరిశీలించామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానికోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాని హోదాలో మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని వెల్లడించారు. విభజన వేళ ఇచ్చిన హామీలను అమలుచేయకపోవడం బాధకరమని చెప్పారు.

హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్:

తెలంగాణలో ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి పోస్టింగ్ ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్ సీపీగా ఉన్న సందీప్ శాండిల్య యాంటీ నార్కొటిక్ వింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేసింది. రాచకొండ పోలీస్ కమిషనర్‌గా సుధీర్‌బాబును, సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతిని నియమించింది. రాచకొండ సీపీ చౌహాన్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్రలను డీజీ ఆఫీస్‌కు అటాచ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ అవినీతి పార్టీ : బిజెపి కార్యకర్తలు

టీ మీడియా, డిసెంబర్ 12, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ లోని రామకృష్ణాపూర్ లో మంగళవారం బిజెపి కార్యవర్గ సభ్యులు ఆర్మూల పోశం, వేముల అశోక్ కాంగ్రెస్ పార్టీ అవినీతి మరొక్కసారి బయటపడిందని విమర్శించారు. జార?ండ్ రాష్ట్రంలో ఎంపీ ధీరజ్ సాహు ఆఫీసులో ఐటీ శాఖ 500 కోట్ల రూపాయలు సోదాలు చేసి పట్టుకోవడం జరిగింది.దేశంలో ఇంత పెద్ద మొత్తంలో సొమ్ము దొరకడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.కాంగ్రెస్కు మాత్రమే ఈ ఘనత దక్కుతుందని విమర్శించారు ఇదే మాదిరిగా దేశంలో అవినీతి సొమ్మును విస్తరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కోసం శత విధాలుగా ప్రయత్నిస్తుందన్నారు కేంద్ర ఇంటెలిజెన్స్ ఐటి శాఖలు పసిగట్టి సొమ్మును వెతికి తీయడం జరిగింది.మొన్న జరిగిన తెలంగాణ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విచ్చలవిడిగా సొమ్మును పంచి అధికారంలోకి రావడం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది.ఇచ్చిన హామీలను నిలబెట్టేంతవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని వేముల అశోక్ అన్నారు.

కిషన్ రెడ్డి తప్పుకోనున్నారా.?

టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీబ్యూరో :

బీజేపీ హైకమాండ్ తెలంగాణ కాషాయ పార్టీని ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. కమలం పార్టీ రాష్ట్ర సారథిగా ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నియమించారు. బీజేపీ హైకమాండ్ ఒత్తిడితో పార్టీ పగ్గాలు చేపట్టిన కిషన్ రెడ్డి శక్తి మేర కష్టపడ్డారు. ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇతరులకు ఇవ్వాలని కిషన్ రెడ్డి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే దానిపై బీజేపీ హైకమాండ్ కసరత్తు మొదలుపెట్టింది.తెలంగాణ కాషాయ దళపతిగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై పార్టీలో విస్తృత చర్చ కొనసాగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో కొత్తగా ఎటువంటి ప్రయోగాలు చేయకుండా కంటిన్యూ కావాలని ఓ వైపు యోచిస్తోంది. అయితే రాష్ట్ర నేతల మధ్య సమన్వయం లేకపోవడం పార్టీకి ఇబ్బందిగా మారింది. రాష్ట్ర స్థాయి నేతలు ఎవరికి వారు సోషల్ మీడియాలో సొంత పార్టీలో ప్రత్యర్థులను డీగ్రేడ్ చేస్తూ కామెంట్స్ పెట్టడం పార్టీకి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఇక పార్టీ ఫుల్ టైమర్ గా పనిచేసిన రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ వెళ్లిపోయిన తర్వాత%్రా% కొత్తగా ఎవరిని నియమించలేదు.దీంతో రాష్ట్ర పార్టీ నేతల సమన్వయం పెద్ద తలనొప్పిగా మారింది. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర పార్టీగా అధ్యక్షుడిగా అదనపు బాధ్యతలు మోస్తున్నారు. రాజ్యసభ సభ్యుడు డా లక్ష్మణ్ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులుగా, పార్లమెంటరీ బోర్డు సభ్యులుగా ఉన్నారు. ఇక ఎంపీ బండి సంజయ్.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా

కొనసాగుతున్నారు. ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. వీరందరిని పక్కన పెట్టి కొత్త నేతను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని పార్టీ హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం.గతంలో బండారు దత్తాత్రేయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శిగా పనిచేసి మహారాజ్ గంజ్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తర్వాత బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. ఇటీవల మధ్యప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా విష్ణుదత్త శర్మను నియమించింది. ఇతను ఏబీవీపీ జాతీయ సంఘటన కార్యదర్శి, ఫుల్ టైమర్ గా పనిచేశారు. అదేతరహాలో తెలంగాణ బీజేపీ పగ్గాలు%్రా% గతంలో ఇక్కడ రాష్ట్ర సంఘటన కార్యదర్శిగా పనిచేసిన మంత్రి శ్రీనివాస్‌కు ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై జాతీయ పార్టీ కసరత్తు చేస్తున్నారు.చండిఘడ్ కేంద్రంగా పంజాబ్ సంఘటన కార్యదర్శిగా పనిచేస్తున్న మంత్రి శ్రీనివాస్ కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తారా ? కొత్త ప్రయోగం చేస్తారా ? లేదా అన్నది చూడాలి.మరోవైపు మధ్యప్రదేశ్ బీజేపీ ఇంఛార్జ్ గా ఉన్న మురళీధర్ రావు కూడా రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీ హైకమాండ్ ప్రయోగం చేస్తుందా ? లేదా ? అన్నది చూడాలి.

బస్టాండ్ లో ఆటో డ్రైవర్ల ఆందోళన

టీ మీడియా, డిసెంబర్ 12, మద్నూర్ :

అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం ఒక గ్యారెంటీగా కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టో విడుదల చేయడం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మొగ్గు చూపుతూ అధికారంలోకి తీసుకురావడం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అధికారాన్ని చేపడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేపట్టిన రెండవ రోజు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు బస్సు సురక్షితం మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వ సౌకర్యాలతో ఆటో డ్రైవర్ల కార్మికులంతా ఆటోలకు గిరాకులు లేక రోడ్డున పడుతున్నామని తమకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఆటోడ్రైవర్లంతా భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు ఈ ఆందోళన మద్నూర్ మండల ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ ముజాహిద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ఆందోళనకు బిచ్కుంద జుక్కల్ మండలాలకు చెందిన ఆటో యూనియన్ అధ్యక్షులు హాజరై పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఆటోలో ఏ ఒక్క ప్రయాణికులు ఎక్కలేని పరిస్థితి నెలకొంటుందని దీని మూలంగా ఆటో డ్రైవర్ల మంతా రోజువారి కూలి కూడా రాని పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారం అవుతుందని ఆటోలకు గిరాకి లేక ఫైనాన్స్ డబ్బులు కట్టలేక ఇంటి అద్దెలు చెల్లించలేక పిల్లల చదువులకు ఫీజులు కట్టలేని పరిస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఒకపక్క సంతోషంగా కనిపిస్తుంటే మరోపక్క ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ ఆందోళన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

సీఎం రేవంత్‌రెడ్డితో ఎంఐఎం ఎమ్మెల్యేల భేటీ

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సారధ్యంలో ఏడుగురు ఎంఐఎం ఎమ్మెల్యేలు..రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎంఐఎం ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమై పాతబస్తీ, మూసీ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటివరకు బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించిన ఎంఐఎం పార్టీ...సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం కావడంతో ఆసక్తి నెలకొంది. సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి..అన్ని శాఖలపై వరుస రివ్యూలు నిర్వహిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

అంగన్వాడి లు సమ్మె, నిరసన దీక్షలు ప్రారంభం

టీ మీడియా, డిసెంబర్ 12, రైల్వే కోడూరు:

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్, అందరూ సమ్మెలో పాల్గొన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరాహార దీక్షలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు దీక్షలు చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, ప్రిన్సిపల్ సెక్రెటరీ జవహర్ రెడ్డి, కమిషనర్, ఆధ్వర్యంలో జరిగిన చర్చలు విఫలం కావడంతో, విది లేని పరిస్థితుల్లో సమ్మె లోకి పోవాల్సి వచ్చిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ కన్నా, వెయ్యి రూపాయలు అదనంగా పెంచుతామని ఆమె ఇచ్చారని, నాలుగున్నర సంవత్సరమైనా హామీ అమలు చేయలేదన్నారు. 11,500 మాత్రమే, వర్కర్లకు, ఆయాలకు, మినీ వర్కర్లకు, 7000 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి హామీ ధరలకు అనుగుణంగా, వేతనాలు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు.అధికారులు అధికార పార్టీ రాజకీయ నాయకులు వేధింపులు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రాజెక్టు గౌరవ

అధ్యక్షురాలు, మంజుల. అధ్యక్షురాలు ఎన్ రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, మండల కార్యదర్శి జి పద్మ,, వెన్నెల, శిరీష, లీలావతి, ఈశ్వరమ్మ,, మైతిలి, సునీత, నిర్మల, వాణి, సిఐటియు మండల కోశాధికారి కర్రతోటి హరి నారాయణ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి జాన్ ప్రసాద్,అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ ఏఐటి యుసి జిల్లా కో కన్వీనర్ సరోజ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గంగాధర్ తదితరులు నాయకులు, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి మరో షాక్..

-వడ్డీతో సహా రూ.20కోట్లు చెల్లించాలని నోటీసులు

టీ మీడియా, డిసెంబర్ 12, ఆర్మూరు :

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి మరో షాక్ తగిలింది. వడ్డీతో సహా రూ.20 కోట్ల రుణాన్ని చెల్లించాలి అంటూ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి అధికారులు నోటీసులు జారీ చేశారు. మామిడిపల్లిలోని జీవన్ రెడ్డి ఇంటికి నోటీసులు అంటించారు. 2017లో తన జీవన్ రెడ్డి భార్య పేరుతో తీసుకున్న లోన్ కు సంబంధించి అసలు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. ఇచ్చిన గడువులోగా లోక్ చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులు పేర్కొన్నారు. జీవన్ రెడ్డితో పాటు గ్యారెంటీ సంతకాలు పెట్టిన మరో నలుగురికి కూడా నోటీసులు జారీ చేశారు...ఆర్మూరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తీసుకున్న రూ.20కోట్ల రుపాయలు రుణాన్ని తక్షణం చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. తీసుకున్న అప్పుకు జీవన్ రెడ్డి కనీసం వడ్డీ కూడా చెల్లించడం లేదని..వడ్డీ అసలు సహా మొత్తం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తక్షణం రుణం చెల్లించాలని లేదంటే చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆయన ఇంటి గోడలకు నోటీసులు అంటించారు.

మాజీ డీజీపీ అంజనీకుమార్ పై సస్పెన్షన్ ఎత్తివేత

కొన్ని రోజుల క్రితం జీవన్ రెడ్డి లీజుకు తీసుకున్న ఓ మాల్ కు సంబంధించి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మాల్ లీజుకు సంబంధించి ఆర్టీసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. రూ.కోట్లలో జీవన్ రెడ్డి బకాయిలు చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు.

డి.జె.ఎఫ్ నూతన జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నిక

- ఎమ్మెల్యే ను సన్మానించిన డిజెఎఫ్ సభ్యులు

టీ మీడియా, డిసెంబర్ 12, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో డి జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి ఆధ్వర్యంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డిలు హాజరయ్యారు.అనంతరం జిల్లా కమిటీ నిర్వహించిన పదవులను పాత కార్యవర్గ సభ్యులలో ఉత్సాహంగా ఉండి యూనియన్ కొరకు పాటుపడే వారిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నుకోవడం జరిగింది.మాదాసు శ్రీకాంత్ యాదవ్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా,గోర్కటి సురేష్ ను ప్రధాన కార్యదర్శిగా, పసునూటి ఆంజనేయులును ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ, సభ్యత్వాలను పెంచడం తమ వంతు బాధ్యతగా కీలకపాత్ర పోషిస్తామని చెప్పారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు డి జె ఎఫ్ జిల్లా కమిటీ, రాష్ట్ర నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ గృహాలు ఇచ్చేలా కృషి చేయాల్సిందిగా కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి

ప్రభుత్వంతో మాట్లాడతానని నా వంతు సహాయ సహకారాలు జర్నలిస్టులందరికీ ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సతీష్, వెంకటేష్ ,సురేష్,పిట్టల ఈశ్వర్,వేల్పుల నరేష్ లు పాల్గొన్నారు.

టీడీపీలోకి కడప జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు : బీటెక్ రవి

టీ మీడియా, డిసెంబర్ 12, కడప :

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు హీటెక్కుతున్నాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇన్‌చార్జ్‌లను మార్చటం..దానిపై టీడీపీ నేతల సెటైర్లు ఇలా రోజు రోజుకు పొలిటికల్ హీట్ పెరుగుతోంది. ఇదిలా ఉంటే టీడీపీ నేత బీటెక్ రవి చేసిన పోస్ట్ మరింత హీటెక్కిస్తోంది. త్వరలోనే కడప జిల్లా నుంచి ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు టీడీపీలోకి జంప్ అవుతున్నారా..? అంటూ క్వశ్చన్ మార్కుతో పోస్ట్ చేశారు.త్వరలోనే టీడీపీలోకి ముగ్గురు కడప జిల్లా ఎమ్మెల్యేలు.. అని పేర్కొంటునే రెండో లైన్‌లో .. కడప జిల్లాలో ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు టీడీపీలోకి జంప్ కావటానికి సిద్ధంగా ఉన్నారా..? అని క్వశ్చన్ మార్క్ పెట్టారు. తమ చేరికపై సమాచారాన్ని టీడీపీ అధినేత చంద్రబాబుకు తెలియజేయనున్నారా..? అంటూ మరో క్వశ్చన్ మార్క్ పెట్టి పోస్ట్ చేయటంతో ఈ పోస్ట్ ఏపీని హీటెక్కిస్తోంది. మరీ ముఖ్యంగా కడప జిల్లాలో సంచలనంగా మారింది.అలాగే బీటెక్ రవి అరెస్టుకు ఈ జంపింగ్ కారణమా..?అనే సందేహాన్ని కూడా వెలిబుచ్చారు. ఇంతకీ టీడీపీలోకి జంప్ కానున్న ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు ఎవరు..? త్వరలోనే జంపింగ్ సీక్రెట్ వీడనుందా..? అంటూ బీటెక్ రవి చేసిన ఈ పోస్ట్ సంచలనం కలిగిస్తోంది.

సీఎం పర్యటన కోసం మనుషులను నిర్బంధించడం దారుణం

టీ మీడియా, డిసెంబర్ 12, తిరుపతి:

ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినంత మాత్రాన ఏమీ జరగదని వైసిపి అధిష్ఠానాన్ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. "తెలంగాణలో మాదిరిగానే ఏపీలో కూడా ప్రభుత్వం మార్పు తప్పదు. జగన్ పాలనలో అహంకారం, నియంతత్వం పెరిగిపోయింది. ఆయన హెలికాప్టర్‌లో తిరిగితే ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయి. సీఎం పర్యటన కోసం మనుషులను నిర్బంధించడం దారుణం" అని నారాయణ విమర్శించారు.

మహానందిలో ఘనంగా లక్ష కుంకుమార్చన

టీ మీడియా, డిసెంబర్ 12, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం చివరి రోజైన మంగళవారం రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, విజయ కుమారిల సహకారంతో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, సుధా కుమారి దంపతులు శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలను పండితులు వేదక్తంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ కామేశ్వరి అమ్మవారికి ప్రీతిగా లోక సౌభాగ్యం కోసం, శంఖాభిషేకము, లక్ష కుంకుమార్చన, చండీహోమం, మూలమం